క్లుప్తంగా

ఆర్థిక సాయం

భూపాలపల్లి అర్బన్: మండలంలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన సిద్ధం రాకేశ్‌పటేల్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాదిరాజ్ సాయి రతన్ (ఎంఎస్ఆర్) యువ సేన టీమ్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు నాగవెళ్లి విక్రమ్, బుర్ర మహేష్, బుర్ర అశోక్, బుర్ర రాజు, యోగేంద్ర చారి, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



పలిమెల: మండలంలోని పలిమెల గ్రామానికి చెందిన దందేర సత్యం అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. వెంటనే ఆయన స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ పత్రాలను గురువారం బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది అందజేశారు.

సన్మానం



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గొల్ల బుద్దారం తండాకు చెందిన సంతోష్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా జనగామ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో సంతోష్‌ను సేవాలాల్ సేన జాతీయ, రాష్ట్ర నాయకులు అభినందించి సన్మానించారు.

విద్యార్థులకు అభినందన



చిట్యాల: మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు బుధవారం వెలువడిన యూజీ, సెకండ్, నాలుగవ సెమిస్టర్ ఫలితాలల్లో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల కరస్పాండెంట్ కందికొండ రాజు గురువారం తెలిపారు. దీంతో విద్యార్థులను ఆయన అభిందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, లోకేందర్, కుమార్, రజిత, మమత, శ్రీలత, ప్రీతి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామ శివారు పల్లె ప్రకృతి వనం వద్ద పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఎండీ.రఫీ, శ్రీనివాస్, ఎండీ.అకీమ్‌పాషా, తిరుపతి, నరేష్, రాకేశ్, సురేష్, లక్ష్మన్, కుమార్ వద్ద నుంచి రూ.3200లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిరుపేదకు దహన సంస్కారాలు

మొగుళ్లపల్లి: మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన బొచ్చు సౌందర్య కొంత కాలం నుంచి కిడ్నీల సమస్యతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో వారి దగ్గర దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి. దీంతో విషయాన్ని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆమె మృతదేహానికి సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ నేర్పాటి అశోక్, టేకుమట్ల మండల ఇన్‌చార్జ్ జెట్టి రమేశ్, రాజ్ నాయక్, యూత్ ఇన్‌చార్జ్ చింతకింది రాజు, నేర్పాటి శ్రీనివాస్, నేర్పాటి స్వామి పాల్గొన్నారు.

కాలం చెల్లిన వాహనాలతో ముప్పు



టేకుమట్ల: కాలం చెల్లిన వాహనాలు వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. విషపూరిత వాయువులను విడుదల చేస్తూ విడదల చేస్తున్నాయి. కాలం చెల్లిన వాహనాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల వాహనాలు దర్జాగా సవారీ చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలం చెల్లిన వాహనాలను వెంటనే సీజ్ చేయాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



చిట్యాల: ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



మొగుళ్లపల్లి: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మొగుళ్లపల్లి: మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని దేశానికి ప్రాతినిధ్యం వహించాలని సూచించారు. రెండు రోజులుగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కల్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్, పద్మ, లలిత, విజయభాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చిట్యాల: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడాతాయని ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, మధు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని జడలపేట ఉన్నత పాఠశాలలో క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఫీజికల్ డైరెక్టర్లు లింగయ్య, సాంబమూర్తిలు మాట్లాడుతూ.. ప్రతి రోజు క్రీడలు ఆడాలని తెలిపారు. అలాగే ఆయా పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చెస్ తదితర ఆటలు నిర్వహించారు. క్రీడలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, రాజమౌళి, లక్ష్మీ, పావని, లావణ్య, రజిత, శంకర్, విజయలక్ష్మీ, రాంనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాటారంలో..



చిట్యాల: జడల్‌పేటలో..

కాటారం: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్, గిడుగు రాంమూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడల ప్రాముఖ్యత, తెలుగు భాషా గొప్పదనం గురించి వివరించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినులు కవిత, సరిత, పీఈటీ రాజేశ్వరి, అరుణ, విజయ, శ్రీలత, నళిని, రాజమణి పాల్గొన్నారు.

రుణమాఫీపై కుటుంబ నిర్ధారణ సర్వే



వివరాలు సేకరిస్తున్న వాసుదేవరెడ్డి

రేగొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రైతు రుణమాఫీకి అర్హత కలిగి రుణమాఫీకి నోచుకోని రైతులకు కుటుంబ నిర్ధారణ సర్వే గురువారం నిర్వహించారు. అర్హత ఉండి రుణమాఫీ కాని రైతుల వివరాలు నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో అర్హులై ఉండి, రేషన్ కార్డు లేక, లేదా ఇతర కారణాలతో రుణమాఫీ వర్తించని రైతుల వివరాలను వారి ఇళ్ల వద్దకు వెళ్లి సమాచారాన్ని తెలుసుకుని వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో నమోదు చేశారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

గోవిందరావుపేట: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, పహాణీ నకల్‌పై తీసుకున్న రైతుల రుణాలకు రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం రూ.2లక్షలకంటే ఎక్కువ రుణం ఉంటే మొదటగా బ్యాంకులో డబ్బులు జమ చేయాలని నిబంధన పెట్టి వాటిని రద్దు చేయకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఏజెన్సీలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేకుండా పహాణీ నకల్‌పై అనేక మంది రైతులు రుణాలు తీసుకున్నారని తెలిపారు. తక్షణమే వారికి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల కారణాలతో రుణమాఫీ చేయకుండా కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. రుణాలు మాఫీచేయకుంటే పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, గొంది రాజేష్, నాయకులు కట్ట వెంకటేశ్వరరావు, సోలిపురం రాజు, నిమ్మల భిక్షం పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చేపట్టాలి



భూపాలపల్లి రూరల్: సమావేశంలో పాల్గొన్న నాయకులు



మొగుళ్లపల్లిలో..

భూపాలపల్లి రూరల్: బీజేపీ సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య పార్టీ ముఖ్య కార్యకర్తలకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాపయ్య హాజరై మాట్లాడారు. గ్రామాల వారిగా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ ప్రముఖ్ శివనాత్రి వేణు, మండల ఇన్‌చార్జ్ విప్లవ కుమార్ రెడ్డి, మండల సహ ప్రముఖులు దామోదర్ రెడ్డి, జంజర్ల సురేష్, దుర్గయ్య, శ్రీను, స్వామి, రవి రాజా, నరసయ్య, విజేందర్ రెడ్డి, కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ జన్నే మొగిలి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ జన్నే మొగిలి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. మండలంలో 37 బూత్ కమిటీలు ఉన్నాయని ప్రతి బూత్‌లో 200 మంది సభ్యులు తక్కువ కాకుండా సభ్యత్వాలను చేయాలన్నారు. అనంతరం మోరే వేణుగోపాల్ రెడ్డిని సభ్యత్వ మండల కన్వీనర్‌గా, కో కన్వీనర్‌లుగా బండారి శ్రీనివాస్, పెండ్లి మల్లారెడ్డి నియమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమలాపురం సాంబశివరావు, వేముల రాజయ్య, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు కుమ్మరి సారయ్య, రత్న శైలేందర్ మండల ఉపాధ్యక్షుడు పులి వెంకట్ రెడ్డి, రాస భిక్షపతి, తిరుపతి సామల తిరుపతిరెడ్డి, చిలకమరి రాజేంద్రప్రసాద్, పులి కోమల్ రెడ్డి, జమలాపురం రాజు, తుమ్మ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మహాముత్తారం: పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రాజకుమారి



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న వైద్యురాలు నాగరాణి

మహాముత్తారం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి సందీప్ అన్నారు. మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీపాదకాలనీలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 43మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ.. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమారి, సూపర్‌వైజర్ హేమలత, హెల్త్‌అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎం రజిత, ఆశావర్కర్లు సరిత, శైలజ, సునిత తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాణి అన్నారు. గురువారం మండలంలోని వేములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు జంక్ ఫుడ్స్ తినొద్దని, వేడి వేడి ఆహార పదార్థాలు తీనాలన్నారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలని పిల్లలకు సూచించారు. అలాగే మెట్టుపల్లి గ్రామంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వరి, డాక్టర్ రఘురాం, కంటి డాక్టర్ సత్యనారాయణ, పల్లె దావఖాన వైద్యాధికారిణి సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజు, హెల్త్ సూపర్‌వైజర్ జమున,హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఏఎన్ఎం సర్వూప పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

కాటారం: మండల కేంద్రానికి చెందిన పులిచేరు సంపత్ అనే వ్యక్తిని బెదిరించి, దాడిచేసి, భయాందోళనలకు గురి చేసిన గంట శ్రావణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు రోజుల క్రితం కాటారంలో జరిగిన పెళ్లి భరత్‌లో గొడవను మనసులో పెట్టుకొని శ్రావణ్ దాడికి పాల్పడినట్లు సంపత్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ చేసి కోర్టు ఆదేశాల మేరకు పరకాల జైలుకు తరలించినట్లు వివరించారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

‘శభాష్ ఎన్పీడీసీఎల్ సిబ్బంది’



రాత్రి సమయంలో చెరువులోకి దిగిన సిబ్బంది

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గురువారం సాయంత్రం భారీ వర్షం గంటపాటు దంచికొట్టింది. దీంతో మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వచ్చే 33కేవీ విద్యుత్ లైన్ మంగళికుంట చెరువులో తెగిపడింది. సుమారు 12 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచింది. ఎన్పీడీసీఎల్ లైన్‌ఇన్‌స్పెక్టర్ సదానందం ఆధ్వర్యంలో సిబ్బంది ఏఎల్ఎంలు హరిశంకర్, రాజు, అన్‌మ్యాన్డ్ సిబ్బంది ప్రవీణ్, వెంకటిలు రాత్రి పూట చెరువులో భుజాల వరకు వచ్చిన నీటిలో దిగి సాహసం చేశారు. స్తంభంపైకి ఎక్కి శ్రమించి తెగినవైర్లకు మరమ్మతులు చేసి రాత్రి 9గంటల వరకు విద్యుత్ సరఫరాను అందించారు. వారు చేసిన సాహసానికి గ్రామస్తులు అభినందలు కురిపిస్తు శభాష్ ఎన్పీడీసీల్ సిబ్బంది అంటూ పేర్కొన్నారు.

కనకదుర్గమ్మకు బోనాలు



అమ్మవారి ఆలయానికి వెళ్తున్న మహిళలు

మంగపేట: మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామాల ప్రజలు గురువారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బహుజన పూజారుల సేవా సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో మంగపేటలోని శివాలయం నుంచి బోరునర్సాపురంలోని కనకదుర్గమ్మ ఆలయానికి శివసత్తులు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటు వెళ్లి బోనాలను సమర్పించారు. శివసత్తులు, మహిళలకు అమ్మవారు పూనడంతో పూనకాలతో ఊగిపోయారు. ఆలయంలోని దుర్గమ్మఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని, తమ పిల్లాపాపలతో గొడ్డు, గోదా ఆయురారోగ్యాలతో సల్లంగా ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ మానుపెలి వేణు, పల్లపు హరీష్, చిప్ప లక్ష్మీనారాయణ, ముక్తేశ్వర్‌రావు, సారయ్య, ధనలక్ష్మి, భాగ్యమ్మ, స్వరూప, స్రవంతి, శివసత్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పశువుల సంచారం



ఆస్పత్రిలోకి వచ్చిన పశువులు

కాళేశ్వరం: మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రాత్రివేళల్లో పశువులు సంచరిస్తున్నాయి. బుధవారం రాత్రి కొన్ని పశువులు వార్డుల్లో ఉన్న వ్యర్థాలను తినేందుకు వచ్చాయి. దీంతో స్థానికులు వీడియోలు తీసి సోషల్‌మీడియాలో గురువారం వైరల్ చేశారు. కాగా, కోతులు, కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నట్లు వార్తపత్రికల్లో రాగా, కొత్తగా వార్డుల్లోకి పశువులు రావడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు.

చెట్ల నరికివేతను అడ్డుకున్న అధికారులు

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని చెన్నాపూర్ శివారులో సింగరేణి విశ్రాంత ఉద్యోగి దయ్యాల సమ్మయ్య 20 సంవత్సరాల క్రితం పట్టా భూమిని కొనుగోలు చేసి టేకు చెట్లను పెంచాడు. గురువారం తాను పెంచిన టేకుచెట్లను నరుకుతండగా పట్టా భూమిలోని చెట్లతో పాటు, చెరువు శిఖం భూమిలోని చెట్లను నరుకుతున్నాడంటూ గ్రామస్తులు, అధికారులు అడ్డుకున్నారు. సదరు రైతు సర్వే నంబర్ 179 పట్టా భూమిలో పెంచిన చెట్లను మాత్రమే నరుకుతున్నానని తన దగ్గర పత్రాలు ఉన్నాయని అధికారులకు తెలిపాడు. దీంతో సరైన పత్రాలు చూపిన తర్వాతనే టేకు దుంగలను తీసుకెళ్లాలని అధికారులు రైతులను ఆదేశించారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో పోలీసులు

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొప్పుల తిరుపతి రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కలిపాక, పెంకవాగు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోకి ఎవరైన అనుమానిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చినట్లు అయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి కుమార్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

కుటీర పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు

మంగపేట: మహిళా పొదుపు సంఘాల సభ్యులు మహిళా శక్తి పథకం ద్వారా కుటీర పరిశ్రమలను నెలకొల్పుకుని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో 19వ వార్షిక మహాసభను మండల సమాఖ్య అధ్యక్షురాలు వట్టం కృష్ణవేణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. మహిళా శక్తి పథకం ద్వారా పాడిగేదెల పెంపకం, పెరటికోళ్ల పెంపకం, ఆహార ఉత్పత్తులు తదితర చిన్న చిన్న కుటిర పరిశ్రమలను నెలకొల్పుకునేందుకు రుణాలు మంజూరు చేయనున్నారని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఏ అప్పారావు, ఆర్‌ఎం శ్రీనిధి అశోక్, సీసీలు, మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి సెంటర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన అరుణ్ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దుర్గమ్మ గుడి సెంటర్ వద్ద వాహనం గుంటలో పడి అదుపుతప్పటంతో కింద పడి తలకు తీవ్ర గాయాలైయ్యాయని తెలిపారు. దీంతో ఆటోలో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

ప్రత్యేక పూజలు



శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

మల్హర్: శ్రావణ ఏకదశి ఆరుద్ర నక్షత్ర సందర్భంగా మండలంలోని తాడిచర్ల హనుమాన్ ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆర్చకులు శ్యామ్ సుందర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు శివుడికి నమక చమక సహిత లఘున్యాస రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.